ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

## బులెటిన్ నెం. XXXIV/41/2023

రాష్ట్ర రైతాంగానికి

వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 24.05.2023 (బుధవారం) నుండి 28.05.2023 (ఆదివారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

## గత మూడు రోజుల వాతావరణం:

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 36 నుండి 43 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 19 నుండి 29 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

## రాబోవు ఐదు రోజుల వాతావరణం:

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు రెండు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి మరియు తరువాత మూడు రోజులలో వాతావరణం పొడిగా ఉండవచ్చును. పగటి ఉష్ణోగ్రతలు 39 నుండి 43 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 22 నుండి 30 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

## హెచ్చరిక:

రాబోవు 24 గంటలలో రాష్ట్రంలోని రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్ నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జనగాం, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, సంగారెడ్డి, మెదక్ మరియు నాగర్ కర్నూల్ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- కోసిన పంటలను ముందు జాగ్రత్తగా సురక్షిత ప్రాంతానికి తరలించవలెను. మార్కెట్ కు తరలించిన దాన్యం తడవకుండా టార్పాలిన్ తో కప్పి వుంచవలెను.
- ఉరుములు పిడుగులు పడే సమయంలో రైతులు విద్యుత్ స్థంబాలు, విద్యుత్ తీగలు మరియు చెరువులు, నీటి కుంటలకు దూరంగా ఉండవలెను.
- రైతులు తడిచిన వరి ధాన్యాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించి ఆరబెట్టుకోవాలి.
- వర్షాలు కురిసే సూచనలున్నందున అధిక వర్షపు నీరు బయటికి పోవడానికి ఆరుతడి మరియు కూరగాయ పండించే పొలంలో మురుగు కాలువలు ఏర్పాటు చేసుకోవాలి.

- ప్రస్తుతం రాష్ట్రంలో వివిధ పంటలు కోత దశలో ఉన్నాయి. పంటలు కోత తరువాత రైతులు పాటించవలసిన సూచనలు.
- వేసవి దుక్కుల చేయడం వలన భూమి గుల్లభారి నీటి నిల్వ శక్తి పెరుగుతుంది కోసస్థ దశలో ఉన్న చీడపీడలు మరియు కలుపు మొక్కల గింజలు మరియు దుంపలు వేడిమికి నశిస్తాయి. అందువల్ల అప్రమత్తంగా ఉండి వేసవి జల్లులను ఆసరా చేసుకొని వేసవి దుక్కులను చేసుకోవాలి.
- వేసవి దుక్కులు చేసుకున్న రైతులు పచ్చిరొట్ట పైరుగా విత్తుకోవాలి.
- మట్టి నమూనాలను సేకరించి నేల లోని పోషక విలువల సమాచారం కొరకు మట్టి నమూనాలను పరిక్ష చేయించుకోగలరు.
- ప్రత్తి మోడులను పొలం నుండి తీసివేయడం ద్వారా రాబోవు వానాకాలం పంటలో గులాబి రంగు పురుగు ఉధృతిని తగ్గించవచ్చు.
- ష్రెడ్డర్ పరికరాన్ని ఉపయోగించి ప్రత్తి మోడులను చిన్న చిన్న ముక్కలుగా చేసినట్లయితే తొందరగా నేలలో కలిసిపోతాయి.
- వరి యంత్రాలతో కోసేటప్పుడు వరి కొయ్యలు సాధ్యమైనంత వరకు నేలకు దగ్గరగా ఉండే విధంగా కోసుకోవాలి.
- వరి కోసిన తరువాత వరి దుబ్బలను కాల్చకుండా మల్చర్ ను (అందుబాటులో ఉన్న ప్రాంతాలలో) ఉపయోగించి చిన్న చిన్న ముక్కలుగా చేసినట్లయితే తొందరగా నేలలో కలిసిపోయి పర్యావరణానికి నష్టం కలుగకుండా ఉంటుంది.
- వర్షాధారపు పంటలను సరైన సమయంలో విత్తుకోడానికి విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందులు సేకరించుకోవాలి.

**పశుగ్రాస పంటలు**

- నీటి వసతి గల ప్రాంతాలలో పచ్చిమేత కొరకు పశుగ్రాస పంటలుగా జొన్న మరియు మొక్కజొన్న పంటలను వేసుకోవచ్చును.
- తక్కువ నీటి వసతి గల ప్రాంతాలలో పశుగ్రాస పంటలుగా సజ్జ మరియు బొబ్బర్ల పంటలను వేసుకోవచ్చును.

## వంగ

- వంగ పంట పూత నుండి పిందె దశలో ఉన్నది.
- వంగలో రసం పీల్చే పురుగులు గమనించడమైనది. నివారణకు, 0.3 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ లేదా 0.3 గ్రా. థయోమిథాక్సాం మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు గమనించడమైనది. నివారణకు ఎకరానికి 10-15 లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. తలలను త్రుంచి 10000 పి.పి.యమ్ వేపనూనెను 3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రనిలిప్రోల్.

## మిరప

- మిరప పంట పూత నుండి పిందె దశలో ఉన్నది.
- మిరపలో రసం పీల్చే పురుగులు గమనించడమైనది, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది, నివారణకు 1.25 మి.లీ. నోవాల్యూరాన్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో కోయినోఫొర కొమ్మకుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు, 3 గ్రా. పైరాక్లోస్ట్రోబిన్ + మెటిరామ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## టమాట

- టమాట పంట పిందె నుండి కాయ దశలో ఉన్నది.
- టమాటలో పొగాకు లద్దెపురుగు, శనగ పచ్చ పురుగు మరియు సూది పురుగుల ఉధృతిని గమనించడానికి ఎకరాకు 10 చొప్పున లింగాకర్షకబుట్టలు అమర్చుకోవాలి. అజాడిరక్టిన్ (వేపనూనె) 10000 పి.పి.ఎం 2-3 మి.లీ. మందును లీటరు నీటికి కలిపి 10 రోజులకు ఒకసారి పిచికారి చేయాలి.

- పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు 1.5 మి.లీ. నోవాల్యూరాన్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**బెండ**

- బెండలో కాయ తొలుచు పురుగు గమనించడమైనది. నివారణకు 0.5 గ్రా. ఇమమేక్టిన్ బెంజోయెట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కాకర**

- కాకరలో బూజు తెగులు గమనించడమైనది. నివారణకు, 2.5 గ్రా. మాంకోజేబ్ లేదా 2 గ్రా, మెటలాక్సిల్ లేదా 2 గ్రా. కార్బండజిమ్ + మాంకోజేబ్ మిశ్రమ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**నిమ్మ**

- నిమ్మలో సూక్ష్మ దాతువుల లోపం గమనించడమైనది. నివారణకు 5గ్రా. ఫార్ముల-4 మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**బత్తాయి**

- బత్తాయిలో వేరుకుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు 2 గ్రా. కార్బెండజిమ్ లేదా 3 గ్రా. మాంకోజేబ్ లేదా 1% బోర్డో మిశ్రమాన్ని లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళు తడిచేలా పోయాలి.
- సేంద్రియ ఎరుగులు, పచ్చిరొట్ట ఎరువులు ఎక్కువగా వాడాలి. 1 కిలో ట్రైకోడేర్మా కల్చరును 90కిలోల పశువుల ఎరువు, 10 కిలోల వేప పిండితో కలిపి 15రోజులు మాగపెట్టి చెట్టుకు పది కిలోల చొప్పున పాదులో వేసి కలియబెట్టాలి. ఒక కిలో యూరియా 100 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- బత్తాయిలో బంక తెగులు గమనించడమైనది. నివారణకు 2గ్రా. మేటలాక్సిల్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళు తడిచేలా పోయాలి.

**జామ**

- జామలో పిండినల్లి గమనించడమైనది. నివారణకు, 1 గ్రా. ఎసిఫేట్ 75 యస్.పై లేదా 0.3 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ + 5 మి.లీ. వేపనూనె లేదా 2 మి.లీ. మాలాథియాన్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**పశుపోషణ**

- ఆవులు మరియు గేదేలలో గొంతువాపు వ్యాధి మరియు జబ్బవాపు వ్యాధి సోకుటకు అనుకూలం వీటి నివారణకు, 6 నెలల వయసు పైబడి పశువులలో టీకాలు వేయించాలి.
- గొర్రెలలో మరియు మేకలలో చిటుకు వ్యాధి సోకుటకు అనుకూలం వీటి నివారణకు, 6 నెలల వయసు పైబడి వాటికి టీకాలు వేయించాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

-----------------------------------------------------------------

ప్రకటన: ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి, వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం, వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్ ఫోన్. నెం. 9989625231

# PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY

**Agro Climate Research Centre (ACRC),**
**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**

**Bulletin No. XXXIV/41/2023**

# WEATHER BASED AGROMET ADVISORIES FOR TELANGANA STATE

**FROM DATE: 24.05.2023(Wednesday) TO 28.05.2023 (Sunday)**

**Grameen Krishi Mausam Seva (GKMS Project)**

## INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

## Weather details of past 3 days:

During last three days, light to moderate rains occurred at few places over different parts of the State. The maximum and minimum temperatures ranged between $36^0$C to $43^0$C and $19^0$C to $29^0$C respectively.

## Forecasted weather for the next 5 days:

As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains may occur at isolated places over different parts of the State during next two days and dry weather very likely to prevail during remaining three days. The maximum and minimum temperatures are likely to range between $39^0$C to $43^0$C and $22^0$C to $30^0$C respectively.

## Warnings:

Thunderstorm accompanied with lightning and gusty winds very likely to occur at isolated places in Rangareddy, Vikarabad, Mahabubnagar, Wanaparthy, Narayanpet, Jogulamba Gadwal, Mulugu, Bhadradri Kothagudem, Khammam, Nalgonda, Suryapet, Mahabubabad, Jangaon, Siddipet, Yadadri Bhuvanagiri, Hyderabad, Medchal Malkajgiri, Sangareddy, Medak and Nagarkurnool districts of Telangana during next 24 hours.

## Weather based Agromet Advisories

- Transport the harvested produce to safe places or cover it with tarpaulins.
- **Move away from water bodies, electric poles and wires.**
- Farmers are advised to dry the harvested rice in safe places, which is damaged due to the unseasonal rainfall.
- In ID crops provide drainage channels to remove excess water.
- In the state, at present various crops are in the harvesting stage. Farmers are advised to follow some advises after the harvest of the crops.
- Farmers are advised to take up summer ploughing to increases the water holding capacity of the soil and also to expose the hibernating pupae of pests and diseases along with seeds and rhizomes of problematic weeds to the desiccating sun.
- Farmers are advised to go for sowing of green manure crops in already summer ploughed fields.
- Collect and test the soil sample for the soil nutrient status.
- Remove cotton stalks from the field to reduce the incidence of Pink Boll Worm in cotton during next ensuing Kharif season.
- Make the cotton stalks into small pieces using cotton Shredder.
- While harvesting the paddy with harvesters, leaving the stubbles very close to the ground as much as possible.
- Advised the farmers no to burn the paddy stubbles.  Use the mulcher to make small pieces as they are readily decomposed without polluting the environment.
- Advised to procure and keep ready the seed, fertilizers and pesticides for timely sowing of rainfed crops.

## Fodder Crops

- Take up sowing of fodder Jowar and Fodder Maize for green fodder where ever sufficient water is available and Fodder Bajra and Fodder Cowpea in less water available areas.

## Brinjal

- Crop is at Flowering and Fruiting stage.
- Incidence of sucking pests is noticed in Brinjal. To control, spray Imidacloprid @ 0.3 ml or Thiamethoxam @ 0.3g per liter of water.
- Incidence of Shoot and Fruit borer is observed in Brinjal. To control, install 10-15 pheromone traps per acre followed by spraying of Neem Oil 10000 PPM @ 3 ml per liter of water. Pinching of shoot tips is also advised.
- If incidence is more spray Flubendiamide @ 0.25 ml or Emamectin Benzoate @ 0.4 g.

## Chillies

- Crop is at Flowering and Fruiting stage.
- Incidence of sucking pests is noticed in Chillies. To control, spray Dimethoate @ 2 ml or Acephate @ 1.5 g per litre of water.
- Incidence of Spodoptera is noticed in Chillies. To control, spray Novaluron @ 1.25 ml per liter of water.
- Incidence of Coneophora stem rot is noticed in Chillies. To control, spray Pyraclostrobin + Metiram @ 3 g per liter of water.

## Tomato

- Crop is at Flowering and Fruiting stage.
- Arrange 10 pheromone traps per acre to monitor the incidence of Spodoptera, Helicoverpa and Ping Worm. As a preventive measure during initial stage spray Azadirachtin 10000 PPM @ 3 ml per liter of water.
- If incidence is more spray Novaluron @ 1.5 ml or Emamectin Benzoate @ 0.4g or Flubendiamide @ 0.25 ml or Chlorantriniliprole @ 0.3 ml per liter of water.

## Bhendi

- Incidence of Fruit Borer is observed in Bhendi. To control, spray Emamectin benzoate @ 0.5 g per liter of water.

## Bitter Gourd

- Incidence of Downy mildew is observed in Bitter Gourd. To control, spray Mancozeb @ 2.5 g or Metalaxyl @ 1 g or SAAF (Carbendazim + Mancozeb) @ 2 g per liter of water.

## Acid Lime

- Incidence of Micronutrient deficiency was observed. To correct, spray Formula-4 @ 5 g per liter of water.

## Sweet Orange

- Incidence of Dry Root Rot is noticed in Sweet Orange. To control, soil drench with Carbendazim @ 2 g or Mancozeb @ 3 g per liter of water or 1% Bordeaux mixture.
- Use organic fertilizers such as green manures. Incubate the mixture of 1 kg of Trichoderma culture with 90 kg farmyard manure and 10 kg Neem powder for 15 days under shade. Then apply 10 kg mixture per plant. Spray urea @ 1 kg per 100 liters of water.
- Incidence of Gummosis observed on Sweet orange. To control, soil drench with Metalaxyl @ 2 g per liter of water.

## Guava

- Incidence of Mealy Bugs is observed in Guava. To control, spray Acephate 75 S.P @ 1 g or Imidachloprid @ 0.3 ml + Neem Oil @ 5 ml or Malathion @ 2ml per liter of water.

## Livestock

- Advice to vaccinate above 6 months old Cattle and Buffaloes, to control Hemorrhagic Septicemia and Black Quarter disease.
- Advice to vaccinate above 6 months old Sheep and Goat, to control Enterotoxemia disease.

**Principal Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC),**
**PJTSAU, Rajendranagar, Hyd-30.**